# ఏపీపీఎస్సీ గ్రూప్-2 స్క్రీనింగ్ టెస్ట్ మోడల్ పేపర్

**సమయం: 2 గంటల 30 నిమిషాలు** **మొత్తం ప్రశ్నలు: 150** **గరిష్ఠ మార్కులు: 150**

**1.** ప్రముఖ శాస్త్రీయ నృత్య కళాకారిణి మృణాళిని సారాభాయ్ ఇటీవల మరణించారు. ఆమె గురించి కిందివాటిలో ఏది సరైంది?

1) అంతరిక్ష పరిశోధనా పితామహుడు విక్రం సారాభాయ్‌కి భార్య

2) ఈమెకు భరత నాట్యం, కథాకళిలో ప్రావీణ్యం ఉంది.

3) ఈమె అహ్మదాబాద్‌లో మరణించారు.

4) పైవన్నీ సరైనవే

**2.** ఇటీవల మలేసియా మాస్టర్స్ గ్రాండ్ ప్రీ గోల్డ్ టోర్నమెంట్ మహిళల సింగిల్స్ విజేత ఎవరు? (ఈ టైటిల్ ఈమె ఇప్పుడు రెండోసారి గెలుచుకుంది.)

1) పి.వి. సింధు 2) సైనా నెహ్వాల్

3) సానియా మీర్జా 4) లలితా భాను

**3.** 2016, జనవరి 25న కేంద్ర ప్రభుత్వం 112 మందికి పద్మ పురస్కారాలు ప్రకటించింది. దీనికి సంబంధించి కిందివాటిని జతపరచండి.

1) రామోజీరావు ఎ) పద్మశ్రీ

2) యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ బి) పద్మవిభూషణ్

3) ఎస్.ఎస్. రాజమౌళి సి) పద్మభూషణ్

1) 1-ఎ, 2-బి, 3-సి 2) 1-సి, 2-బి, 3-ఎ

3) 1-బి, 2-సి, 3-ఎ 4) 1-బి, 2-ఎ, 3-సి

**4.** 2016, జనవరి 30న భారత మాజీ సైన్యాధిపతి జనరల్ కె.వి. కృష్ణారావు న్యూదిల్లీలో మరణించారు. ఆయన స్వస్థలం విజయవాడ. ఆయన కింది రాష్ట్రాల్లో ఏ రాష్ట్రానికి గవర్నరుగా పనిచేయలేదు?

1) జమ్మూకశ్మీర్ 2) మిజోరాం 3) త్రిపుర 4) సిక్కిం

**5.** సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ రిసెర్చ్ ఆన్ బఫెల్లో (CIRB) సంస్థ ఇటీవల 2016, జనవరి 11న కొత్త రకం క్లోనింగ్ గేదెను సృష్టించింది. దాని పేరేంటి?

1) మహిమ – 1 2) క్రిబ్ సంరూప్

3) క్రిబ్ గౌరవ్ 4) క్రిబ్ గరిమా – 2

**6.** 2016, ఫిబ్రవరి 25న 2016 – 17 రైల్వే బడ్జెట్‌ను కేంద్రమంత్రి సురేష్ ప్రభు లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అయితే కిందివాటిని జతపరచండి.

1) మొత్తం థర్డ్ క్లాస్ ఏసీ భోజన సదుపాయంతో ఎ) లేసన్

2) వైఫై, వినోదం, స్థానిక వంటలు బి) అంత్యోదయ సూపర్‌ఫాస్ట్

3) రాత్రి బయలుదేరి ఉదయం గమ్యస్థానం చేర్చే డబుల్ డెక్కర్ ఏసీ రైలు సి) హమ్ సఫర్

4) రిజర్వేషన్ లేని ప్రయాణికుల కోసం డి) ఉదయ్

1) 1-సి, 2-బి, 3-డి, 4-ఎ 2) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి

3) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి 4) 1-సి, 2-ఎ, 3-డి, 4-బి

**7.** ఐపీఎల్‌లో 2016, ఫిబ్రవరిలో కొత్త జట్టును ప్రకటించారు. దాని గురించి కిందివాటిలో నిజమైంది?

ఎ) ఈ జట్టు పేరు గుజరాత్ లయన్స్

బి) ఈ జట్టును రాజ్‌కోట్ కేంద్రంగా ఏర్పాటు చేశారు

సి) ఈ జట్టు యాజమాన్య సంస్థ రిలయన్స్ గ్రూప్

డి) ఈ జట్టు కెప్టెన్ విరాట్ కోహ్లి

1) ఎ, బి, సి 2) ఎ, బి, సి, డి 3) సి, డి 4) ఎ, బి

**8.** 58వ గ్రామీ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం లాస్ ఏంజిల్స్‌లో 2016, ఫిబ్రవరి 15న జరిగింది. దీనికి సంబంధించి కిందివాటిలో ఏది నిజం?

ఎ) గాయకుడు కెండ్రిక్ లామర్ అత్యధికంగా 5 అవార్డులు గెలుచుకున్నాడు

బి) గాయని టేలర్ స్విఫ్ట్ 3 అవార్డులు గెలుచుకుంది

సి) ఆల్బమ్ ఆఫ్ ద ఇయర్ టేలర్ స్విఫ్ట్ (1989) గెలుచుకుంది

డి) సాంగ్ ఆఫ్ ద ఇయర్‌ను ఆలబామా షేక్ గెలుచుకున్నాడు

1) ఎ, డి 2) ఎ, బి, సి

3) ఎ, బి, సి, డి 4) సి, డి

**9.** డాక్టర్ ప్రదమ్‌సింగ్ ప్రధాన్ అధ్యయన్ నివేదిక ప్రకారం మలేరియా రావడానికి తక్కువ అవకాశం ఉన్న రాష్ట్రాలు జమ్మూకశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్. అయితే మలేరియాను ఏ సంవత్సరంలోపు నిర్మూలించాలని మనదేశం లక్ష్యంగా పెట్టుకుంది?

1) 2019 2) 2020 3) 2029 4) 2030

**10.** భారత్‌లో అర్ధవాహకాల్లో సిలికాన్‌కు బదులు టిన్ మోనాక్సైడ్‌ను కనుక్కున్న శాస్త్రవేత్త– (ఫిబ్రవరి 9, 2016న)

1) అశుతోష్ తివారి 2) మనోజ్ తూరి

3) అశుతోష్ ముఖర్జీ 4) అనుపమి చోప్రా

**11.** 2016, మార్చిలో ఆధార్ బిల్లును పార్లమెంట్ ఆమోదించింది. అయితే ఈ బిల్లు ప్రకారం కిందివాటిలో నిజంకానిది-

1) ఆధార్ పౌరసత్వ ధ్రువీకరణ పత్రంకాదు.

2) ఆధార్ సంఖ్యకు దరఖాస్తు పెట్టుకున్న తేదీకి ముందు సంవత్సరంలో 182 రోజులపాటు భారత్‌లో నివసించిన వ్యక్తులు ఆధార్ కార్డు పొందడానికి అర్హులు.

3) భారత్‌లో ప్రస్తుతం 90 కోట్ల మందికి ఆధార్ ఉంది.

4) ఆధార్ నమోదు ప్రక్రియలో తప్పుడు సమాచారాన్ని ఉద్దేశ పూర్వకంగా ఇస్తే అలాంటి వ్యక్తికి గరిష్ఠంగా 3 సంవత్సరాల జైలు లేదా 10 వేలు రూ. జరిమానా విధిస్తారు.

**12.** పర్యావరణ మంత్రిత్వ శాఖ పరిధిలో ఉండే జాతీయ అటవీ సర్వే సంస్థ ప్రతి రెండేళ్లకు ఒకసారి దేశంలో అటవీ విస్తీర్ణాన్ని అంచనా వేస్తుంది. 2016, మార్చిలో వేసిన అంచనా ప్రకారం జాతీయ అటవీ శాతం 22%. అయితే హెక్టారు పరిధిలో ఎంత మేర పచ్చదనం ఉంటే అడవిగా గుర్తిస్తారు?

1) 10% 2) 30% 3) 70% 4) 60%

**13.** 2016, మార్చి 11 నుంచి 13 వరకు 3 రోజులపాటు ప్రపంచ సాంస్కృతిక ఉత్సవాలు న్యూఢిల్లీలో జరిగాయి. ఈ ఉత్సవాలను ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు రవిశంకర్ నిర్వహించారు. అయితే ఆర్ట్ ఆఫ్ లివింగ్‌ను ఎప్పుడు స్థాపించారు?

1) 1961 2) 1971 3) 1981 4) 1991

www.eenadupratibha.net

**14.** పూర్ణో అజితోక్ సంగ్మా (పి.ఎ. సంగ్మా) 2016, మార్చి 4న (శుక్రవారం) మరణించారు. ఈయన లోక్‌సభ మాజీ స్పీకర్. మేఘాలయలోని 'తురా' నియోజక వర్గం నుంచి 9 సార్లు ఎన్నికయ్యారు. 1996 – 98 మధ్య కాలంలో లోక్‌సభ స్పీకర్‌గా పని చేశారు. అయితే సంగ్మా 2013లో స్థాపించిన పార్టీ ఏది?

1) యునైటెడ్ ప్రజాస్వామ్య పార్టీ

2) నేషనల్ పీపుల్స్ పార్టీ

3) పీపుల్స్ డెమోక్రటిక్ అలయెన్స్

4) జోరామ్ జాతీయతా పార్టీ

**15.** ఇటీవల నిషేధిత ఉత్ప్రేరకం 'మెల్డోనియం' తీసుకున్నందుకు ఐక్యరాజ్యసమితి ఏ క్రీడాకారిణిని తమ అంబాసిడర్‌గా తొలగించింది?

1) అన్నా కోర్నికోవా 2) షరపోవా 3) సెరీనా విలియమ్స్ 4) అలెన్ బాడర్

**16.** 2016, ఏప్రిల్‌లో దేశంలోనే తొలి కిరోసిన్‌రహిత నగరంగా దేన్ని ప్రకటించారు?

1) మైసూర్ 2) చండీగఢ్ 3) గుర్గావ్ 4) జంషెడ్‌పూర్

**17.** 2016, ఏప్రిల్ 24న ఝార్ఖండ్‌లోని జంషెడ్‌పూర్‌లో జరిగిన పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ప్రధాని ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం ఇంక్రిమెంటల్ రెవల్యూషన్ ఇండెక్స్ విభాగంలో అవార్డును ప్రకటించింది. అయితే కిందివాటిలో ఏ పంచాయతీకి స్వశక్తీకరణ పురస్కార్ అవార్డు లభించింది?

1) పుట్టం రాజువారి కండ్రిగ 2) జేగురుపాటు

3) ధర్మసాగరం 4) లంబసింగి

**18.** 2016, ఏప్రిల్ 22న జపాన్ తొలిసారిగా అభివృద్ధి చేసిన స్టెల్త్ యుద్ధ విమానాన్ని పరీక్షించింది. దీనికి X – 2 అని పేరుపెట్టారు. కిందివాటిలో ఏ దేశానికి స్టెల్త్ పరిజ్ఞానం లేదు?

1) అమెరికా 2) ఇంగ్లండ్ 3) చైనా 4) రష్యా

**19.** 2016, ఏప్రిల్ 19న కేంద్ర మహిళా శిశు అభివృద్ధి శాఖామంత్రి మేనకాగాంధీ భేటి బచావో – బేటీ పడావో అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీని గురించి కిందివాటిలో సత్యం కానిది?

1) మొదటగా దీన్ని 61 జిల్లాల్లో అమలు చేస్తున్నారు.

2) దీన్ని 2015, జనవరి 22న ప్రారంభించారు

3) లైంగిక నిష్పత్తిని సంవత్సరానికి కనీసం 10 పాయింట్లు పెంచాలి.

4) పైవన్నీ

**20.** డెంగీ వ్యాధి నివారణకు ప్రపంచంలో మొదటిసారిగా డెంగీ వ్యాక్సినేషన్' అనే కార్యక్రమం నిర్వహించిన దేశం?

1) ఫిలిప్పీన్స్ 2) చైనా 3) రష్యా 4) భారత్

**21.** ప్రపంచంలోనే మొదటి హాల్ గ్రాఫిక్ ప్లేట్లతో ఉండే మొబైల్ ఫోన్‌ను ఇటీవల ఏ దేశ శాస్త్రవేత్తలు అభివృద్ధిపరిచారు?

1) అమెరికా 2) కెనడా 3) ఆస్ట్రేలియా 4) న్యూజిలాండ్

**22.** 2016, మేలో నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం ఎన్నికల ఫలితాలు ప్రకటించాయి. అయితే అసోం రాష్ట్రానికి సంబంధించి కిందివాటిలో సరికానిది?

1) అసోం సి.ఎం. శర్బానంద్ సోనోవాల్ మజులి నియోజక వర్గం నుంచి గెలుపొందారు.

2) అసోంలో మొదటిసారిగా బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

3) బీజేపీ కూటమికి 86 సీట్లు లభించాయి.

4) బీజేపీ కూటమిలో ఏజీపీతోపాటు ఏయూడీఫ్ కూడా ఉంది.

**23.** ఉగ్రవాదులపై నిఘా పెట్టేందుకు బ్రిటన్ పరిశోధకులు రూపొందించిన మానవరహిత డ్రోన్ విమానం-

1) జైపర్ – A 2) సైపర్ – S 3) జైపర్ – S 4) ట్రైపర్ – A

**24.** 42వ G – 7 సమావేశం 2016, మే 27న జపాన్‌లో జరిగింది. అయితే దీనికి సంబంధించి కిందివాటిలో సరైంది?

1) జపాన్‌లోని యొకిహామా నగరంలో ఈ సమావేశం జరిగింది.

2) ఈ కూటమి 1975లో ఏర్పడినప్పుడు దీనిలోని సభ్యదేశాలు 8.

3) 2014లో ఈ కూటమి నుంచి కెనడాను తొలగించారు.

4) దీనిలో ఫ్రాన్స్ కూడా ఒక సభ్య దేశమే.

**25.** భారతీయ అమెరికా పాత్రికేయురాలు నీలా బెనర్జీకి ప్రతిష్ఠాత్మక 'ఎడ్గార్ పో' అవార్డు లభించింది. అయితే ఈ పురస్కారాన్ని ఎవరిస్తారు?

1) భారత పార్లమెంటు సంఘం 2) అమెరికా జర్నలిస్టుల సంఘం

3) వైట్‌హౌస్ ప్రతినిధుల సంఘం 4) అమెరికా ప్రభుత్వం

**26.** ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు జిమ్ యంగ్‌కి 2016, జూన్‌లో భారత్‌లో పర్యటించారు. ఈ పర్యటనలో దేశంలో పవర్ ప్రాజెక్టుల అభివృద్ధి కోసం ఒప్పందం కుదిరింది. ఈ ప్రాజెక్టులకు ప్రపంచ బ్యాంకు దాదాపు రూ.6,750 కోట్ల మేర సాయం అందించనుంది. అయితే భారత సోలార్ ఎనర్జీ ప్రోగ్రామ్ వల్ల 2022 నాటికి ఎన్ని మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయడం భారత్ లక్ష్యం?

1) 25,000 మెగావాట్లు 2) 50,000 మెగావాట్లు

3) 75,000 మెగావాట్లు 4) 1,00,000 మెగావాట్లు

**27.** 2016, జూన్ 20న ప్రపంచ శరణార్థుల సంఖ్య 65.3 మిలియన్లకు చేరుకుందని ఐక్యరాజ్యసమితి తెలిపింది. అయితే శరణార్థుల్లో అత్యధిక భాగం కింది దేశానికి చెందినవారు. (ప్రపంచ శరణార్థుల దినోత్సవం – జూన్ 20)

1) ఆఫ్ఘనిస్థాన్ 2) సిరియా

3) పాలస్తీనా 4) ఇరాక్

**28.** 2016, జూన్ 4న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆఫ్ఘనిస్థాన్‌లో పర్యటించారు. అక్కడ రూ.1700 కోట్లతో నిర్మించిన ఆఫ్ఘన్ – భారత్ స్నేహపూర్వక జలాశయాన్ని ప్రారంభించారు. ఈ పర్యటనకు సంబంధించి కిందివాటిలో సరికానిది?

1) ఈ డ్యామ్‌ను పశ్చిమ హెరాత్‌లో హేరీరుడ్ నదిపై నిర్మించారు

2) ఈ డ్యామ్ పాతపేరు సల్మా డ్యామ్

3) ఈ డ్యామ్‌ను భారత్‌కు చెందిన DCF సంస్థ నిర్మించింది.

4) నరేంద్ర మోదీకి ఆఫ్ఘన్ అత్యున్నత పౌరపురస్కారాన్ని ప్రదానం చేశారు.

**29.** 2016 జూన్‌లో భారత్‌లో మొదటి 'హర్లీక్విన్ బేబి' గా భావిస్తున్న పాప జన్మించింది. ఇది ఎక్కడ జరిగింది?

1) నాగ్‌పూర్ 2) పుణె 3) లఖ్‌నవూ 4) కాన్పూర్

**30.** 2016, జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. దీనికి సంబంధించి కిందివాటిలో సరైంది?

1) ఐక్యరాజ్యసమితిలోని 192 స్వదేశాలు యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాయి.

2) ఈ దినోత్సవాన్ని Save the health అనే ఇతివృత్తంతో నిర్వహించారు.

3) జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సం నిర్వహించాలని 2014, డిసెంబరులో UNO ప్రకటించింది.

4) యోగా పితామహుడు పతంజలి జన్మస్థలం ఉత్తరాఖండ్.

**31.** అమెరికా అంతరిక్ష సంస్థ ప్రయోగించిన స్పేస్‌క్రాఫ్ట్ 'జునో' ఏ గ్రహం చుట్టూ పరిభ్రమిస్తూ ఉంది?

1) అంగారకుడు 2) బృహస్పతి 3) శుక్రుడు 4) శని

**32.** 2016, జులైలో జరిగిన 130వ వింబుల్డన్ ఛాంపియన్‌షిప్ మహిళల సింగిల్స్‌లో ఏంజెలికా కెర్బర్ (జర్మనీ) పై సెరెనా విలియమ్స్ (అమెరికా) విజయం సాధించి గ్రాండ్ స్లామ్ టైటిల్‌ను గెలిచింది. ఇది ఆమెకు ఎన్నో గ్రాండ్ స్లామ్ టైటిల్?

1) 22 2) 32 3) 71 4) 167

**33.** ఇటీవల రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా రాజీవ్ సద్భావనా అవార్డు పొందినవారు-

1) శోభాడే 2) లతా మంగేష్కర్ 3) శుభా ముద్గల్ 4) జానకి

**34.** 2016, జూన్ 27న భారతీయ స్టాక్ ఎక్స్ఛేంజీలో విదేశీ పెట్టుబడుల స్థాయి 15% నికి పెంచడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అయితే ఇంతకుముందెంత శాతం ఉండేది?

1) 5 2) 6 3) 7 4) 8

**35.** ప్రపంచాన్ని చుట్టి వచ్చిన తొలి సౌరశక్తి విమానం 'సోలార్ ఇంపల్స్' 2016, జులై 25న తన యాత్ర ముగించుకుని అబుదాబిలోని అల్ అటీన్ ఎగ్జిక్యూటివ్ విమానాశ్రయానికి చేరుకుంది. అయితే దీనికి పైలట్‌లుగా వ్యవహరించిన ఇద్దరు ఏ దేశానికి చెందినవారు?

1) ఈజిప్ట్ 2) స్విట్జర్లాండ్ 3) యూఏఈ 4) ఇటలీ

**36.** 2016, ఆగస్టు 5 నుంచి 21 వరకు బ్రెజిల్‌లోని రియోడిజనిరోలో 31వ ఒలింపిక్స్ క్రీడాపోటీలు ఘనంగా జరిగాయి. దీని గురించి కిందివాటిలో వాస్తవం కానిది?

1) ప్రారంభ వేడుకలు మారకానా స్టేడియంలో 'ఎవల్యూషన్ ఆఫ్ పీపుల్ ఆఫ్ బ్రెజిల్' పేరుతో ఘనంగా నిర్వహించారు.

2) ఏ ఒలింపిక్స్‌లోనైనా మార్చ్‌ఫాస్ట్ ముందుగా ఇంగ్లిష్ అక్షరాల ప్రకారం Aతో మొదలయ్యే దేశంలో నిర్వహిస్తారు.

3) భారత్ 95వ దేశంగా స్టేడియంలోకి అడుగు పెట్టింది.

4) ఈ ఒలింపిక్స్‌లో కొత్తగా చేర్చిన క్రీడలు గోల్ఫ్, రగ్బీ.

**37.** రియో ఒలింపిక్స్ గురించి కిందివాటిలో సరికానిది ఏది?

ఎ) పతకాల పట్టికలో భారత్ 67వ స్థానంలో నిలిచింది.

బి) ఒలింపిక్స్ క్రీడల్లో రజతం గెలిచిన తొలి భారత మహిళ పి.వి. సింధు

సి) ఒలింపిక్స్ జ్యోతిని వెలిగించినవారు థామస్ బాచ్, బాన్‌కీమూన్

డి) గోల్ఫ్‌లో స్వర్ణాన్ని ఫిజి దేశం గెలుచుకుంది.

1) ఎ, బి 2) బి, సి 3) సి, డి 4) ఎ, డి

**38.** 2016, ఆగస్టులో ప్రకటించిన రాజీవ్ ఖేల్‌రత్న అవార్డును కిందివారిలో ఎవరు పొందలేదు?

1) పి.వి. సింధు 2) సాక్షిమాలిక్ 3) దీపా కర్మాకర్ 4) లలితా బాబర్

**39.** GST కౌన్సిల్‌కు ఛైర్మన్‌గా ఎవరు వ్యవహరిస్తారు?

1) ప్రధానమంత్రి 2) ఆర్‌బీఐ గవర్నర్

3) నీతి ఆయోగ్ ఛైర్మన్ 4) కేంద్ర ఆర్థిక మంత్రి

**40.** GST అమల్లోకి వస్తే కిందివాటిలో వేటి ధర తగ్గుతుంది?

1) సిగరెట్లు 2) ఔషధాలు 3) కార్లు 4) రెస్టారెంట్ బిల్లులు

**41.** మూలకణాలను ఉపయోగించి త్రిమితీయ ఊపిరితిత్తులను ఇటీవల అభివృద్ధి చేసిన శాస్త్రవేత్త ఏ దేశస్థుడు?

1) అమెరికా 2) కెనడా 3) రష్యా 4) ఇండియా

www.eenadupratibha.net

**42.** 2016, సెప్టెంబరులో జరిగిన G – 20 సదస్సు గురించి కిందివాటిలో ఏది సరైంది?

ఎ) చైనాలోని బీజింగ్‌లో జరిగింది

బి) ఇది 12వ సదస్సు

సి) 2017లో ఈ సదస్సు జర్మనీలో జరుగుతుంది

1) ఎ　　2) బి　　3) సి　　4) ఏదీకాదు

**43.** 2016, సెప్టెంబరులో జరిగిన ఆసియాన్ (ASEAN) సదస్సు గురించి కిందివాటిలో సరికానిది-

ఎ) ASEANను 1968లో ఏర్పాటు చేశారు.

బి) ఈ సదస్సు థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో జరిగింది.

సి) ASEANలో భారత్‌కు సభ్యత్వం లేదు.

డి) ASEAN ప్రధాన కార్యాలయం జకార్తాలో ఉంది.

1) ఎ, బి　　2) బి, సి　　3) సి, డి　　4) ఎ, డి

**44.** 2016, సెప్టెంబరు 7 నుంచి 18 వరకు 15వ పారా ఒలింపిక్స్ క్రీడలు బ్రెజిల్‌లోని రియోడిజనిరోలో జరిగాయి. దీని గురించి కిందివాటిలో సరికానిది?

ఎ) పారా ఒలింపిక్స్‌లో పతకాల పట్టికలో అమెరికా అగ్రస్థానంలో ఉంది.

బి) 16వ పారా ఒలింపిక్స్ క్రీడలు జపాన్‌లోని క్యోటోలో జరగనున్నాయి.

సి) పారా ఒలింపిక్స్‌లో పతకం గెలిచిన తొలి భారతీయ మహిళ దీపామాలిక్.

డి) పారా ఒలింపిక్స్ పోటీలో ఇరాక్ సైక్లిస్టు సర్వరాజ్ లహము మరణించారు.

1) ఎ, బి　　2) ఎ, బి, సి　　3) బి, సి, డి　　4) ఎ, బి, డి

**45.** సూక్ష్మజీవులను సరఫరా చేసి కాలుష్యకాలను తొలిగించడాన్ని ఏమంటారు?

1) బయోస్టిమ్యులేషన్

2) బయోఅగ్‌మెంటేషన్

3) ఇంట్రినిక్స్ బయో రిమిడియోషన్

4) అన్నీ

**46.** 2016, నవంబరు 13న న్యూజిలాండ్‌లోని దక్షిణ ద్వీప నగరం క్రైస్ట్ చర్చ్‌లో సంభవించిన భారీ భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై ఎంతగా నమోదైంది?

1) 7.8　　2) 8.0　　3) 8.1　　4) 8.2

**47.** మిస్ ఇండియా ఇంటర్నేషనల్ – 2016 అందాల పోటీలో మొదటి రన్నరప్‌గా నిలిచిన రష్మిఠాకూర్ ఏ రాష్ట్రానికి చెందినవారు?

1) పశ్చిమ్ బంగా　　2) మహారాష్ట్ర　　3) దిల్లీ　　4) తెలంగాణా

**48.** ఐరాస అత్యున్నత న్యాయ నిపుణుల బృందమైన అంతర్జాతీయ లా కమిషన్‌కు ఎన్నికైన భారత యువ న్యాయవాది పేరు?

1) సప్తర్షి రాయ్　　2) చావా సత్యనారాయణ　　3) అనిరుద్ధ రాజ్‌పుత్　　4) గోస్వామి

**49.** ఇండియా, ఆఫ్ఘనిస్థాన్‌లతోపాటు త్రైపాక్షిక ఒప్పందంలో భాగస్వామ్యం ఉన్న మూడో దేశం?

1) ఇరాక్　　2) టర్కీ　　3) కువైట్　　4) ఇరాన్

**50.** ప్రస్తుతం ఎన్ని రకాల వస్తు సేవలకు పన్ను మినహాయింపు లభిస్తుంది?

1) 100　　2) 200　　3) 300　　4) 400

**51.** కిందివాటిలో సరికానిదాన్ని గుర్తించండి.

1) ఆర్టికల్ 15(5) – ఉన్నత విద్యాసంస్థల్లో OBC లకు రిజర్వేషన్లు

2) ఆర్టికల్ 16(4) – ఉద్యోగాల భర్తీలో రిజర్వేషన్లు

3) ఆర్టికల్ 16(5) – బ్యాక్‌లాగ్ ఖాళీల విధి విధానాలు

4) ఆర్టికల్ 16(14A) – ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు

**52.** కిందివాటిలో సుప్రీంకోర్టు కేసులు – తీర్పులకు సంబంధించి సరికానిది?

1) చంపకందొరై రాజన్ కేసు – రిజర్వేషన్లు చెల్లవు.

2) ఇనాందర్ కేసు – మైనార్టీ – విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు వర్తించవు.

3) ఎ.వి.ఎస్. నరసింహారావు కేసు – తెలంగాణ ప్రాంతంవారికి తెలంగాణలో ఉద్యోగాలను రిజర్వు చేసే ముల్కీ నిబంధనలు చేయడం.

4) ఎం.ఆర్. బాలాజీ కేసు – కులం ఆధారంగా వెనుకబాటుతనం నిర్దేశించాలి.

**53.** కింది చట్టాలకు సంబంధించి సరికానిది?

1) అస్పృశ్యతా నేర నిషేధ చట్టం – 1955

2) పౌరహక్కుల పరిరక్షణ చట్టం – 1976

3) పార్లమెంట్‌తో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిషేధ చట్టం ఆమోదం – 1989

4) ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం – 1967

**54.** జైనులు సంప్రదాయబద్ధమైన సల్లేఖన వ్రతం (ఉపవాసం దీక్ష ద్వారా మరణాన్ని పొందడం) ఆర్టికల్–21కు వ్యతిరేకం కాదని 2015, ఆగస్టులో ఏ కేసు సందర్భంగా సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది?

1) గుజరాత్ – స్థనక్ వాసీ జైన్ స్రావక్ సంఘ్

2) రాజస్థాన్ – స్థనక్ వాసీ జైన్ స్రావక్ సంఘ్

3) హరియాణా – స్థనక్ వాసీ జైన్ స్రావక్ సంఘ్

4) మహారాష్ట్ర – స్థనక్ వాసీ జైన్ స్రావక్ సంఘ్

**55.** కింది వ్యాఖ్యల్లో సరికానిది ఏది?

1) 'స్వేచ్ఛా, స్వాతంత్ర్యపు హక్కులను రాజ్యాంగానికి ఆత్మగా పేర్కొనవచ్చు' – జస్టిస్ సిక్రీ

2) 'సమాజం కోరిన, రాజ్యం గుర్తించిన అంశాలే హక్కులు'. – గార్నర్

3) 'ప్రాథమిక హక్కులు రాజ్యాంగానికి శాశ్వతత్వాన్ని కలిగించే లంగరు లాంటివి' – జాన్ లాక్

4) 'ఇతరుల స్వేచ్ఛకు భంగం కలిగించకుండా ప్రతివ్యక్తి తనకు నచ్చిన రీతిలో వ్యవహరించడానికి ఉన్న అవకాశమే స్వేచ్ఛ' – హెర్బర్ట్ స్పెన్సర్

**56.** 'బెగార్' అర్థం వెట్టిచాకిరి. దీన్ని ప్రాథమిక హక్కుల్లో ఏ నిబంధనలో చేర్చారు?

1) నిబంధన – 17 2) నిబంధన – 23

3) నిబంధన – 24 4) నిబంధన – 13

**57.** అల్ప సంఖ్యాక వర్గం వారి మత, భాష, విద్యా పరిరక్షణకు ఉద్దేశించిన ప్రాథమిక హక్కు ఏది?

1) మత స్వేచ్ఛ హక్కు 2) నిర్బంధ విద్యావిషయక హక్కు

3) మత మార్పిడి స్వాతంత్ర్యపు హక్కు 4) సాంస్కృతిక విద్యా విషయపు హక్కు

**58.** కిందివాటిలో సరికానిది ఏది?

1) ఆర్టికల్–16(4) – ఎస్సీ, ఎస్టీలకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు.

2) ఆర్టికల్–15(3) – స్త్రీలు, శిశు సంక్షేమం కోసం ప్రత్యేక సదుపాయలు.

3) ఆర్టికల్–16(5) – మత పరమైన కార్యక్రమాల్లో ఆయా మతాల వారికి అవకాశాల కల్పన.

4) ఆర్టికల్–14 – చట్టం ముందు అందరూ సమానులే.

**59.** ఆర్టికల్–20 ప్రకారం కిందివాటిలో సరికానిది ఏది?

1) ఈ నిబంధనను ఇంగ్లండ్ నుంచి గ్రహించారు.

2) 20(1) ప్రకారం చట్టం నిర్దేశించిన ప్రకారమే శిక్షించాలి.

3) 20(2) ప్రకారం వ్యక్తి ఒకసారి చేసిన నేరానికి ఒకటి కంటే ఎక్కువసార్లు శిక్ష వేయరాదు.

4) 20(3) ప్రకారం నిందుతుడిని తనకు తానే వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పుకోమని నిర్బంధం చేయరాదు.

**60.** నిబంధన – 25 ప్రకారం కిందివాటిలో సరికానిది ఏది?

1) మత మార్పిడిలను నిషేధించిన మొదటి రాష్ట్రం – ఒడిశా (1967).

2) 1968లో మధ్యప్రదేశ్ మత మార్పిడులను నిషేధించడం సబబే అని స్టాలిన్ వర్సెస్ మధ్యప్రదేశ్ కేసులో సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది.

3) సిక్కు మతస్థులు 'కృపాణం' అనే కత్తిని ధరించడం తమ సంప్రదాయంలో భాగం.

4) నిబంధన 25(4) ప్రకారం ప్రభుత్వ విద్యాలయాల్లో మత బోధ చేయవచ్చు.

**61.** కింద పేర్కొన్న విషయాలకు సంబంధించి సరికాని దాన్ని గుర్తించండి.

1) Pardon – శిక్షను రద్దు చేసి, క్షమాబిక్షను ప్రసాదించడం.

2) Remession – శిక్షా కాలాన్ని తగ్గించడం.

3) Reprieve – శిక్షను తాత్కాలికంగా వాయిదా వేయడం.

4) Commutation – శిక్ష అమలును దీర్ఘకాలం నిలిపివేయడం.

**62.** ఉత్తర్ ప్రదేశ్‌లో కల్యాణ్ సింగ్ ప్రభుత్వాన్ని రద్దు చేయాలని ఏ ప్రధాని చేసిన సిఫార్సును రాష్ట్రపతి కె.ఆర్. నారాయణ్ తిరస్కరించారు?

1) హెచ్.డి. దేవెగౌడ  2) ఐ.కె. గుజ్రాల్

3) వాజ్‌పాయ్  4) పి.వి. నరసింహారావు

**63.** రాష్ట్రపతి ఆర్. వెంకట్రామన్‌కి సంబంధించి సరికానిదాన్ని గుర్తించండి.

1) వరల్డ్ స్టేట్స్‌మన్ అవార్డు పొందారు.

2) నలుగురు ప్రధానుల పాలనను పర్యవేక్షించారు.

3) 'మై ప్రెసిడెన్షియల్ ఇయర్స్' గ్రంథాన్ని రాశారు.

4) రాష్ట్రపతి పదవిని 'Emergency Lamp' గా అభివర్ణించారు.

**64.** కింద పేర్కొన్న రాష్ట్రపతులు ఎన్నికల్లో వారి ప్రత్యర్థులకు సంబంధించి సరికానిదాన్ని గుర్తించండి.

1) ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ – చతుర్వేది  2) సర్వేపల్లి రాధాకృష్ణన్ – సి.హెచ్. హరిరాం

3) వి.వి. గిరి – నీలం సంజీవ రెడ్డి  4) జ్ఞానీ జైల్ సింగ్ – హెచ్.కె. స్వాల్

**65.** కిందివారిలో ముఖ్యమంత్రిగా పనిచేసి, రాష్ట్రపతి పదవిని చేపట్టినవారిలో లేనిది ఎవరు?

1) జ్ఞానీ జైల్ సింగ్ 2) నీలం సంజీవ రెడ్డి

3) ఆర్. వెంకట్రామన్ 4) శంకర్ దయాళ్ శర్మ

**66.** హరియాణా పర్యటక సంస్థ 'Golf Club' కేసు విషయంలో న్యాయస్థానాల అతి క్రియాశీలత పనికి రానిదని ఎవరు పేర్కొన్నారు?

1) అటార్నీ జనరల్ 2) సుప్రీంకోర్టు 3) కేంద్ర కేబినెట్ 4) అరుణ్ జైట్లీ

**67.** ఆర్టికల్ – 131 ప్రకారం సుప్రీంకోర్టు ఒరిజినల్ విచారణ అధికార పరిధిలోకి రాని అంశం ఏది?

1) ఆర్టికల్ – 275 ప్రకారం కేంద్రం రాష్ట్రాలకు గ్రాంట్లు ఇవ్వడం

2) ఆర్టికల్ – 280 ప్రకారం కేంద్ర ఆర్థిక సంఘం సిఫార్సులు

3) ఆర్టికల్ – 304 ప్రకారం అంతర్ రాష్ట్ర వ్యాపార, వాణిజ్య చట్టాలు

4) ఆర్టికల్ – 368 ప్రకారం రాజ్యాంగ సవరణలు

**68.** సుప్రీంకోర్టు అప్పీళ్ల విచారణాధికార పరిధికి సంబంధించిన ఆర్టికల్స్ నిర్దేశించిన వాటికి సంబంధించి సరికానిది ఏది?

1) ప్రత్యేక అప్పీళ్ల విచారణ పరిధి – ఆర్టికల్ – 136

2) క్రిమినల్ అప్పీళ్ల విచారణ పరిధి – ఆర్టికల్ – 134

3) సివిల్ అప్పీళ్ల విచారణ పరిధి – ఆర్టికల్ – 135

4) రాజ్యాంగ బద్ధమైన అప్పీళ్ల పరిధి – ఆర్టికల్ – 132

**69.** ఆర్టికల్ 129కు సంబంధించి, 'కోర్ట్ ఆఫ్ రికార్డు' కు సంబంధం లేనిది ఏది?

1) కోర్ట్ ఆఫ్ రికార్డులను అనుపూర్వికాలు అంటారు.

2) అశోక్ కుమార్ ఠాకూర్ కేసు సందర్భంగా ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి కల్యాణ్ సింగ్ జైలు శిక్ష, జరిమానాకు గురైయ్యారు.

3) మహ్మద్ సలీం ఇస్మాయిల్ కేసు సందర్భంగా ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి కల్యాణ్‌సింగ్ జైలు శిక్ష, జరిమానాకు గురైయ్యారు.

4) కోర్ట్ ఆఫ్ రికార్డు ధిక్కరణకు 6 నెలలు జైలు శిక్ష, రూ.2000 జరిమానా విధిస్తారు.

**70.** కింద పేర్కొన్నవాటిలో సరికానిది ఏది?

1) ఆర్టికల్ – 125 సుప్రీంకోర్టు న్యాయమూర్తుల జీతభత్యాలు.

2) ఆర్టికల్ – 127 సుప్రీంకోర్టు అడ్‌హక్ (తాత్కాలిక) న్యాయమూర్తులు.

3) ఆర్టికల్ – 134(A) హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేయాలంటే హైకోర్టు అనుమతి తప్పనిసరి.

4) ఆర్టికల్ – 137 సుప్రీంకోర్టు ప్రధాన కేంద్రం దిల్లీలో ఉంది.

**71.** ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి కిందివాటిలో సరికానిదాన్ని గుర్తించండి.

1) ఏపీలో 1964లో స్థానిక సంస్థలకు తొలిసారిగా ఎన్నికలు జరిగాయి.

2) ఏపీలో 1981లో సర్పంచ్ ఎన్నికలను తొలిసారి ప్రత్యక్షంగా నిర్వహించారు.

3) ఏపీలో ఎన్టీఆర్ ప్రభుత్వం 1985లో గ్రామాధికారుల వ్యవస్థను రద్దు చేసింది.

4) ఏపీలో 1985లో పంచాయతీ సమితి వ్యవస్థను ఎన్టీఆర్ ప్రభుత్వం రద్దు చేసి 'మండల వ్యవస్థను' ప్రవేశపెట్టింది.

**72.** ఏపీలో ప్రస్తుతం సంవత్సరానికి 4 సార్లు గ్రామసభ సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించాలి. అయితే కిందివాటిలో సరికానిది ఏది?

1) ఏప్రిల్ 14 2) జనవరి 2 3) జులై 1 4) జనవరి 3

**73.** గ్రామం పంచాయతీలోని వార్డు సభ్యులకు సంబంధించి సరికానిది-

1) జనాభా 1500 – 3000 – 11 మంది సభ్యులు
2) జనాభా 5000 – 10,000 – 15 మంది సభ్యులు
3) జనాభా 3000 – 5000 – 9 మంది సభ్యులు
4) జనాభా 10,000 – 15,000 – 17 మంది సభ్యులు

**74.** స్వాతంత్ర్యానికి ముందు జరిగిన సామాజిక వికాస ప్రయోగాలకు సంబంధించి సరికాని దాన్ని గుర్తించండి.

1) నీలోఖరి ప్రయోగం – ఎస్.కె. డే
2) బరోడా ప్రయోగం – వి.టి. కృష్ణమాచారి
3) మార్తాండం ప్రయోగం – రూపల్ కునాల్
4) ఇటావా ప్రయోగం – ఆల్బర్ట్ మేయర్

**75.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) భారత్‌లో స్థానిక సంస్థలను 'Little Republics' గా ఛార్లెస్ మెట్‌కాఫ్ పేర్కొన్నారు.
2) మన గ్రామసభను పోలిన వ్యవస్థ స్విట్జర్లాండ్‌లోని ల్యాండ్స్ గెమెండ్.
3) మధ్యయుగంలో పట్టణ శాంతి భద్రతల అధికారి కొత్వాల్.
4) 1833 చార్టర్ చట్టం ద్వారా స్థానిక సంస్థలకు తొలిసారిగా పన్నులు విధించే అధికారం కల్పించారు.

**76.** పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులను ప్రజా సేవకులుగా పరిగణించాలనీ ఏ కేసు సందర్భంగా సుప్రీంకోర్టు పేర్కొంది?

1) పి.వి. నరసింహారావు వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా
2) కరణ్ జోహార్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా
3) కమల్‌నాథ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా
4) ఉమా భారతి వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా

**77.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) పార్లమెంట్‌ను కించపరుస్తూ వార్త రాసిన బ్లిట్జ్ పత్రికాధిపతి కరంజియాను రాజ్యసభకు పిలిచి క్షమాపణ చెప్పించారు.
2) సభాధిపతి అనుమతి లేకుండా వరుసగా 60 రోజులు సమావేశాలకు గైర్హాజరు అయ్యే పార్లమెంట్ సభ్యుడు తన సభ్యత్వాన్ని కోల్పోతాడు.
3) పార్లమెంట్ సమావేశాలు జరిగే సందర్భంలో పార్లమెంట్ సభ్యులను అరెస్టు చేయరాదని కె. ఆనందన్ నంబియార్ కేసులో సుప్రీంకోర్టు పేర్కొంది.
4) కనీసం 10% సీట్లు సాధించిన పార్టీని ఆయా సభల్లో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఆయా సభాధిపతులు నిర్ణయిస్తారు.

**78.** కింది ఆర్టికల్స్‌కి సంబంధించి సరికాని దాన్ని గుర్తించండి.

1) ఆర్టికల్ – 93 – స్పీకర్, డిప్యూటీ స్పీకర్ల ఎన్నిక.
2) ఆర్టికల్ – 111 – పార్లమెంటు ఆమోదం పొందిన బిల్లు రాష్ట్రపతి సంతకంతో చట్టంగా మారుతుంది.
3) ఆర్టికల్ – 121 – న్యాయస్థానంలో విచారణలో ఉన్న అంశాలను పార్లమెంటులో చర్చించవచ్చు.
4) ఆర్టికల్ – 98 – లోక్‌సభ, రాజ్యసభల సచివాలయాల గురించి తెలుపుతుంది

**79.** భారత్‌లో నివాసం ఉండని భారతీయులు మనదేశంలో ఓటు హక్కును కలిగి ఉంటే ఎన్నికల్లో పోటీ చేయవచ్చని ఏ కేసు సందర్భంగా సుప్రీంకోర్టు పేర్కొంది?

1) డి.కె. తరవేది సిద్ధాంత వర్సెస్ విజయ్ మాల్యా
2) పన్నీర్ సెల్వం వర్సెస్ రామ్‌దేవ్
3) అరుణాపాల్ వర్సెస్ దేవకిశోర్
4) సందీప్ కె. జైన్ వర్సెస్ ఎ.ఎస్.ఎల్. మల్హోత్రా

**80.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) పదవిలో ఉండగా మరణించిన స్పీకర్ – జి.ఎం.సి. బాలయోగి

2) అత్యధిక కాలం స్పీకర్‌గా వ్యవహరించినవారు – బలరాం జెక్కర్

3) బి.డి. దాస్, ఇంద్రజిత్ గుప్తాలు 4 సార్లు చొప్పున లోక్‌సభకు ప్రొటెం స్పీకర్‌లుగా వ్యహరించారు.

4) స్పీకర్ పదవిని మనం బ్రిటన్ నుంచి గ్రహించాం.

**81.** మన రాజ్యాంగం అమల్లోకి వచ్చిన నాటికి విద్యాపరిషత్ లేని రాష్ట్రం-

1) బొంబే 2) అస్సాం 3) మధ్యప్రదేశ్ 4) బీహార్

**82.** ప్రస్తుతం మనదేశంలో విధాన పరిషత్‌లు 7 రాష్ట్రాల్లో ఉన్నాయి. అయితే కిందివాటిలో విధాన పరిషత్ లేని రాష్ట్రాన్ని గుర్తించండి.

1) బిహార్ 2) తమిళనాడు

3) కర్ణాటక 4) మహారాష్ట్ర

**83.** విధాన పరిషత్ సభ్యుల ఎన్నికకు సంబంధించి సరికానిదాన్ని గుర్తించండి.

1) $\frac{1}{3}$వ వంతు సభ్యులను స్థానిక సంస్థల ప్రతినిధులు ఎన్నుకుంటారు.

2) $\frac{1}{6}$వ వంతు సభ్యులను గవర్నరు నామినేట్ చేస్తారు.

3) $\frac{1}{12}$వ వంతు సభ్యులను విధానసభ సభ్యులు ఎన్నుకుంటారు.

4) $\frac{1}{3}$వ వంతు సభ్యులను విధాన సభల సభ్యులు ఎన్నుకుంటారు.

**84.** కిందివాటిలో సరికానిది ఏది?

1) విధాన పరిషత్ పదవీకాలం 6 సంవత్సరాలు.

2) విధాన పరిషత్‌ను రాష్ట్రశాసనసభ తీర్మానం ద్వారా పార్లమెంట్ ఏర్పాటు చేస్తుంది.

3) ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి 1/3వ వంతు సభ్యులు పదవీ విరమణ చేయగా వారి స్థానంలో కొత్తవారు ఎన్నికవుతారు.

4) విధాన పరిషత్ గ్రాడ్యుయేటర్స్ ఓటర్ల నమోదు డిగ్రీ చేసిన 3 సంవత్సరాల తర్వాత మాత్రమే అవకాశం ఉంటుంది.

**85.** పార్లమెంట్ సభ్యులు /రాష్ట్రశాసనసభ సభ్యుల అనర్హతను పార్లమెంట్ చట్టం ద్వారా మాత్రమే చేయగలదని ఏ కేసు సందర్భంగా సుప్రీంకోర్టు పేర్కొంది?

1) లిల్లీ థామస్ 2) రామకృష్ణ హెగ్డే

3) చిరంజిత్ లాల్ 4) ఎం.ఎల్. జార్జి

**86.** కిందివాటిలో సరికాని జతను గుర్తించండి.

1) ఆర్టికల్ – 285 – రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వం ఆస్తులపై పన్నుల మినహాయింపు.

2) ఆర్టికల్ – 289 – రాష్ట్రప్రభుత్వాల ఆస్తులపై కేంద్ర ప్రభుత్వం నుంచి పన్నుల మినహాయింపు.

3) ఆర్టికల్ – 293 – కేంద్ర ప్రభుత్వ రుణ సమీకరణ విధానం.

4) ఆర్టికల్ – 304 – అంతర్ రాష్ట్ర వ్యాపార వాణిజ్య చట్టాలను కేంద్రమే రూపొందిస్తుంది.

**87.** ప్రస్తుతం మనదేశంలో కేంద్ర, రాష్ట్రాల మధ్య ఆదాయ వనరులను పంపిణీ చేసే విషయంలో ఏ ఫార్ములాను అనుసరిస్తున్నారు?

1) గాడ్గిల్ ఫార్ములా 2) ముఖర్జీ ఫార్ములా

3) రంగరాజన్ ఫార్ములా 4) సేన్ ఫార్ములా

**88.** కింద పేర్కొన్న ఆర్టికల్స్‌కు సంబంధించిన సరికాని దాన్ని గుర్తించండి.

1) ఆర్టికల్ – 265 – చట్టబద్ధంగా ప్రజల నుంచి పన్ను వసూలు చేయాలి

2) ఆర్టికల్ – 275 – కేంద్ర, రాష్ట్రాలకు ఇచ్చే సహాయక గ్రాంట్లు

3) ఆర్టికల్ – 263 – అంతర్ రాష్ట్ర మండలి ఏర్పాటు

4) ఆర్టికల్ – 260 – కేంద్రం రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేయడం

**89.** 1966లో ఏర్పడిన మొదటి పరిపాలనా సంస్కరణల సంఘానికి సంబంధించి సరికాని దాన్ని గుర్తించండి.

1) మొదటి అధ్యక్షుడు – మొరార్జీ దేశాయ్

2) రెండో అధ్యక్షుడు – కె. హనుమంతయ్య

3) ఇది ఏర్పరిచిన పాలనీ సంస్కరణల టీమ్‌కు అధ్యక్షులు – ఎం.సి. సెతల్వాడ్

4) న్యాయ సలహాదారుడు – రాంజెఠ్మలాని

**90.** కేంద్ర, రాష్ట్ర సంబంధాలపై అధ్యయనం కోసం తమిళనాడులోని DMK ప్రభుత్వం నియమించిన కమిటీలో లేనిది ఎవరు?

1) పి.వి. రాజమన్నార్

2) లక్ష్మణ స్వామి మొదలియార్

3) కె.ఎం. మునియప్పన్

4) పి. చంద్రారెడ్డి

**91.** కిందివాటిలో సరికాని దాన్ని గుర్తించండి.

1) ఆర్టికల్ – 244(1) – రాష్ట్రపతి ఒక ప్రాంతాన్ని షెడ్యూల్డ్ ప్రాంతంగా ప్రకటిస్తారు.

2) ఆర్టికల్ – 342 – రాష్ట్రపతి షెడ్యూల్డ్ తెగల నిర్వచనాన్ని ఇస్తారు.

3) ఆర్టికల్ – 343 – షెడ్యూల్డ్ తెగలవారికి లోక్‌సభలో కేటాయించిన సీట్లు.

4) ఆర్టికల్ – 332 – రాష్ట్ర విధానసభలో షెడ్యూల్డ్ తెగలకు కల్పించిన రిజర్వేషన్లు.

**92.** కిందివాటిలో సరికానిదాన్ని గుర్తించండి.

1) షెడ్యూల్డ్ ప్రాంతాలున్న ప్రతి రాష్ట్రంలో షెడ్యూల్డ్ తెగల సలహా మండలిని ఏర్పాటు చేయాలి.

2) షెడ్యూల్డ్ తెగల సలహా మండలిలో సభ్యుల సంఖ్య – 30

3) షెడ్యూల్డ్ తెగల సలహా మండలిలో సభ్యుల సంఖ్య – 20

4) షెడ్యూల్డ్ తెగల సలహామండలిలోని మొత్తం సభ్యుల్లో $\frac{3}{4}$వ వంతు సభ్యులు షెడ్యూల్డ్ తెగల శాసన సభ్యులై ఉండాలి.

**93.** కిందివాటిలో సరికానిదాన్ని గుర్తించండి.

1) భారత రాష్ట్రపతి 1950లో షెడ్యూల్డ్ ప్రాంతాల ఉత్తర్వులను జారీ చేశారు.

2) 1951లో మద్రాస్ షెడ్యూల్డ్ ఏరియా ఉత్తర్వులను జారీ చేశారు.

3) జిల్లాలోని షెడ్యూల్డ్ ప్రాంతాలను పునర్విభజించారు.

4) 4వ పంచవర్ష ప్రణాళిక కాలంలో ట్రైబల్ సబ్ ప్లాన్‌ను ప్రారంభించారు.

**94.** కిందివాటిలో సరికానిదాన్ని గుర్తించండి.

1) 6వ షెడ్యూల్‌లో అసోం, మేఘాలయ, మిజోరాం, త్రిపుర రాష్ట్రాలను పొందుపరిచారు.

2) 94వ రాజ్యాంగ సవరణ చట్టం 2006, జూన్ 12 నుంచి అమల్లోకి వచ్చింది.

3) ఆర్టికల్ 164 ప్రకారం ఝార్ఖండ్, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల్లో గిరిజన సంక్షేమ శాఖామంత్రిని తప్పనిసరిగా నియమించాలి.

4) అత్యధిక గిరిజన తెగల జనాభా శాతం ఝార్ఖండ్‌లో ఉంది.

**95.** కిందివాటిలో సరికానిదాన్ని గుర్తించండి.

1) ఆర్టికల్ 371(A) – నాగాలాండ్ రాష్ట్రానికి కల్పిస్తున్న రక్షణలను తెలియజేస్తుంది

2) నాగాలాండ్ రాష్ట్ర గవర్నరు 'ట్యు యాన్ సాంగ్' జిల్లాలో ప్రాంతీయ మండలిని ఏర్పాటు చేశారు

3) ట్యు యాన్ సాంగ్ ప్రాంతీయ మండలిలో సభ్యుల ఎన్నిక పద్ధతిని పార్లమెంట్ నిర్ణయిస్తుంది

4) ట్యు యాన్ సాంగ్ ప్రాంతీయ మండలిలో 35 మంది సభ్యులుంటారు

**96.** భారత ఉపరాష్ట్రపతిని ....

1) భారతదేశంలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటు వేసి ఎన్నుకుంటారు

2) భారతదేశ రాష్ట్రపతి నియమిస్తారు

3) ఎలక్టోరల్ కాలేజీ ఇతడిని ఎన్నుకుంటుంది

4) ప్రధానమంత్రి తన ప్రత్యేక అధికారంతో నియమిస్తారు

**97.** ఏ దేశ పార్లమెంటును స్టార్టింగ్ అని అంటారు?

1) ఫిన్‌లాండ్ 2) జపాన్ 3) అమెరికా 4) రష్యా

**98.** భారత రాష్ట్రపతి పదవికి జరిగే ఎన్నికలను ఎవరు నిర్వహిస్తారు?

1) పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి 2) స్పీకర్

3) భారత అటార్నీ జనరల్ 4) భారత ఎన్నికల కమిషనర్

**99.** భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 75(2) ప్రకారం కేంద్రమంత్రుల పదవీకాలం ఎంత?

1) 5 సంవత్సరాలు 2) రాష్ట్రపతి సంతృప్తిమేరకు పదవిలో ఉంటారు

3) 2 సంవత్సరాలు 4) 6 నెలలు

**100.** రాష్ట్రమంత్రి మండలి సమావేశానికి ఎవరు అధ్యక్షత వహిస్తారు?

1) గవర్నరు 2) ముఖ్యమంత్రి

3) స్పీకరు 4) ప్రభుత్వ ప్రధానకార్యదర్శి

**101.** నీతి ఆయోగ్ నిర్మాణానికి సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?

ఎ) నీతి ఆయోగ్ విస్తరణ రూపం – నేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా

బి) నీతి ఆయోగ్ మొదటి అధ్యక్షుడు – నరేంద్ర మోదీ

సి) నీతి ఆయోగ్ ప్రస్తుత ఉపాధ్యక్షుడు – అరవింద్ పనగారియా

డి) నీతి ఆయోగ్ ప్రస్తుత సీఈవో – అజిత్ దోవల్

1) ఎ, బి, సి 2) బి, సి, డి 3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి

**102.** భారత్‌లో నూతన ఆర్థిక సంస్కరణల శకంలో ప్రణాళికల పాత్ర ఎలాంటిది?

ఎ) ప్రణాళికలు ఎలాంటి పాత్రనూ పోషించలేదు.

బి) సూచనాత్మక స్వభావాన్ని అనుసరించాయి.

సి) పేదలకు సామాజిక భద్రత కల్పించడంలో ప్రముఖ పాత్ర పోషించాయి.

డి) ఆర్థిక అసమానతలు లేని సమాజం రూపొందించే దిశగా చొరవ చూపాయి.

1) ఎ, బి, సి, డి 2) ఎ, బి, సి 3) ఎ 4) బి, సి, డి

**103.** కింద ఇచ్చిన వివిధ ఆర్థిక ప్రణాళికలను, వాటి రూపకర్తల జాబితాతో సరిగా జతపరచండి.

| | | |
|---|---|---|
| 1. పీపుల్స్ ప్లాన్ | ( ) | ఎ) జయప్రకాశ్ నారాయణ్ |
| 2. గాంధీయన్ ప్లాన్ | ( ) | బి) కొంతమంది పారిశ్రామికవేత్తల బృందం |
| 3. సర్వోదయ ప్లాన్ | ( ) | సి) ఎం.ఎన్. రాయ్ |
| 4. బాంబే ప్లాన్ | ( ) | డి) ఎస్.ఎం. అగర్వాల్ |

1) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
2) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
4) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి

**104.** నాబార్డ్ ఏర్పాటుకు సిఫార్సు చేసిన కమిటీ ఏది?

1) గోస్వామి కమిటీ 2) శివరామన్ కమిటీ 3) తివారీ కమిటీ 4) కార్వే కమిటీ

**105.** సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ నమూనాను మొదటిసారిగా ఏ పంచవర్ష ప్రణాళికలో అమలు చేశారు?

1) 11వ 2) 10వ 3) 9వ 4) 8వ

**106.** 1977, డిసెంబరు 23 పారిశ్రామిక తీర్మానానికి సంబంధించి కిందివాటిలో సరైంది?

ఎ) జిల్లా పారిశ్రామిక కేంద్రాలు ఏర్పాటు చేయాలి.

బి) విద్యుత్‌తో నడిచే మార్గాలు కాకుండా చేనేత రంగానికి అధిక ప్రాధాన్యం

సి) జనాతా ప్రభుత్వం ప్రవేశపెట్టింది

డి) చిన్న పరిశ్రమల రంగాన్ని గ్రామాలకు విస్తరించడం

1) సి, డి 2) ఎ, సి 3) సి 4) ఎ, బి, సి, డి

**107.** హజారీ కమిటీ ఏ అంశానికి సంబంధించి సలహాలు ఇచ్చింది?

1) పారిశ్రామిక స్థల నిర్ణయం
2) పారిశ్రామిక మార్కెటింగ్
3) పారిశ్రామిక లైసెన్స్
4) ఇంజినీరింగ్ పరిశ్రమల అభివృద్ధి

**108.** పారిశ్రామిక లైసెన్స్‌కు సంబంధించి సబ్‌లినల్ దత్ కమిటీని ఎప్పుడు నియమించారు?

1) 1967 2) 1982 3) 1970 4) 1977

**109.** 1991 పారిశ్రామిక తీర్మానంలో ఒక ముఖ్య ప్రతిపాదన ఏమిటి?

1) భారతదేశంలో ఎన్ఆర్ఐలు పెట్టుబడులు పెట్టడానికి అనుమతించరు

2) అన్ని రకాల పరిశ్రమలకు లైసెన్సులు లేకుండా చేయడం

3) సాంకేతిక విజ్ఞాన దిగుమతిపై ఆంక్షలను సంవత్సర కాలం వరకు అమలు చేయడం

4) ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులను ప్రాధాన్యం ఉన్న పరిశ్రమల్లో 51% వరకు అనుమతించడం

**110.** ఏ పారిశ్రామిక తీర్మానాన్ని రెండు దఫాలుగా ప్రకటించారు?

1) 1956 2) 1991 3) 1977 4) 1986

**111.** ఆర్థిక సంస్కరణల్లో భాగంగా ఎప్పుడు రూపాయి మూల్యహీనీకరణను రెండుసార్లు చేశారు?

1) 1995 2) 1986 3) 1991 4) 1992

**112.** ఆర్థిక సరళీకరణ దేనికి అనుగుణంగా ఉంటుంది?

1) నియంత్రిత ఆర్థిక వ్యవస్థ
2) సంప్రదాయ స్వేచ్ఛావాదం
3) ఉత్పత్తిపై ప్రభుత్వ నియంత్రణ
4) ఏదీకాదు

**113.** 'సత్వర ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించే నిమిత్తం నియంత్రణల తొలగింపు' అనే దానికి సమాన అర్థాన్ని ఇచ్చే పదం-

1) ప్రైవేటీకరణ 2) ప్రపంచీకరణ 3) సరళీకరణ 4) అన్నీ

**114.** ప్రపంచీకరణకు ముఖ్య కారణం?

1) సాంకేతిక పరిజ్ఞానం 2) మూలధనం

3) అవస్థాపనా సౌకర్యాలు 4) సహజవనరులు

**115.** FEMA ఎప్పుడు అమల్లోకి వచ్చింది?

1) 2000, జూన్ 1 2) 1998, ఏప్రిల్ 1 3) 1991, మార్చి 30 4) 1973, జనవరి 12

**116.** జయాద్ పంట కాలంలో పండించే పంట ఏది?

1) పుచ్చకాయ 2) బార్లీ 3) చెరకు 4) సోయాబీన్

**117.** భారతదేశంలో శీతాకాలపు పంటకాలం-

1) జూన్ – సెప్టెంబరు 2) అక్టోబరు – ఏప్రిల్

3) నవంబరు – మార్చి 4) డిసెంబరు – మే

**118.** భారత ప్రభుత్వం 2016 – 17 బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి నిధులు సమకూర్చడానికి కృషికల్యాణ్ పన్ను 0.5% విధించాలని నిర్ణయించింది. అయితే ఈ పన్ను వేటిపై విధిస్తారు?

1) అన్నిరకాల వస్తువులు 2) వ్యవసాయ వస్తువులు

3) పారిశ్రామిక వస్తువులు 4) అన్ని రకాల సేవలు

**119.** భారత ప్రభుత్వం 'ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజన'ను మరింత బలోపేతం చేయడానికి 2016 – 17 బడ్జెట్‌లో దీర్ఘకాల నీటిపారుదల నిధికి ఎన్ని కోట్ల రూపాయలు కేటాయించింది?

1) రూ.6,000 కోట్లు 2) రూ.20,000 కోట్లు

3) రూ.32,000 కోట్లు 4) రూ.41,000 కోట్లు

**120.** కిందివాటిని జతపరచండి.

| | | |
|---|---|---|
| 1) పప్పుధాన్యాలు | ( ) | ఎ) మహారాష్ట్ర |
| 2) పొద్దుతిరుగుడు | ( ) | బి) ఆంధ్రప్రదేశ్ |
| 3) పత్తి | ( ) | సి) కర్ణాటక |
| 4) జనుము | ( ) | డి) పశ్చిమ్ బంగా |
| | | ఇ) మధ్యప్రదేశ్ |
| | | ఎఫ్) గుజరాత్ |

1) 1-ఇ, 2-సి, 3-ఎఫ్, 4-డి 2) 1-బి, 2-ఎఫ్, 3-ఎ, 4-సి

3) 1-సి, 2-ఎ, 3-బి, 4-డి 4) 1-డి, 2-ఇ, 3-ఎ, 4-బి

**121.** సాధారణంగా హరిత విప్లవాన్ని కింది ఏ కారణం వల్ల విమర్శిస్తారు?

1) రైతులపైన ద్రవ్యపరమైన భారాన్ని మోపింది.

2) ప్రకృతి సిద్ధమైన సారవంతాన్ని చెడగొట్టింది.

3) క్రిమిసంహారక మందుల వల్ల వ్యవసాయ ఉత్పత్తులకు హాని కలిగింది.

4) పంపిణీలో అసమానతలు.

**122.** భూగరిష్ఠ పరిమితి చట్టం 1972 ప్రకారం ఒక కుటుంబంలోని కొడుకు పెద్దవాడైతే అతడిని ఏమని పరిగణిస్తారు?

1) ప్రత్యేక యూనిట్‌గా
2) సంపాదిస్తున్న సభ్యుడిగా
3) రెగ్యులర్ సభ్యుడిగా
4) ఎక్కువ యూనిట్‌గా

**123.** భారతదేశంలో హరిత విప్లవం ఎప్పుడు ప్రారంభమైంది?

1) 1960, రబీ
2) 1966, ఖరీఫ్
3) 1964, రబీ
4) 1962, ఖరీఫ్

**124.** భారతదేశంలో హరిత విప్లవంలో భాగంగా అమలు జరిపిన IADP పథకాన్ని ఎవరు సిఫార్సు చేశారు?

1) ప్రణాళికా సంఘం
2) ఫోర్డ్ ఫౌండేషన్
3) స్వామినాథన్
4) నెహ్రూ

**125.** ICRISAT అంటే ఏమిటి?

1) వ్యవసాయ ఉత్పత్తులకు ధరలు నిర్ణయించే సంస్థ
2) వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌కు సంబంధించిన సంస్థ
3) వ్యవసాయ పంటల పరిశోధనా సంస్థ
4) పైవన్నీ

**126.** 'ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన' పథకం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?

1) 2014, రబీ
2) 2015, ఖరీఫ్
3) 2014, ఖరీఫ్
4) 2016, ఖరీఫ్

**127.** 'ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన' పథకం ద్వారా రైతులు ఆహార ధాన్యాలపై 2% ప్రీమియం చెల్లించాలి. అయితే నూనె గింజలపై ఎంత శాతం చెల్లించాలి?

1) 2%
2) 5%
3) 10%
4) 13%

**128.** సంస్థాగత వ్యవసాయ పరపతి మూలాధారం ఏది?

1) షెడ్యూల్డ్ బ్యాంకులు
2) నాన్ షెడ్యూల్డ్ బ్యాంకులు
3) వడ్డీ వ్యాపారులు
4) అన్నీ

**129.** సంస్థాగత పరపతి లక్షణం ఏమిటి?

ఎ) వడ్డీరేటు తక్కువ
బి) దీర్ఘకాల పరపతి లభిస్తుంది
సి) ఉత్పాదక అవసరాలకు మాత్రమే లభిస్తుంది
డి) రుణాలు సకాలంలో మంజూరు కాకపోవచ్చు

1) సి మాత్రమే
2) ఎ, సి
3) బి, సి
4) ఎ, బి, సి, డి

**130.** భారతదేశంలో ప్రస్తుతం సన్నకారు రైతులు ఏ మార్గాల ద్వారా ఎక్కువగా వ్యవసాయ రుణాలు పొందుతున్నారు?

1) సంస్థాగత మార్గాలు
2) సంస్థాగతం కాని మార్గాలు
3) సూక్ష్మ విత్తసంస్థలు
4) ఏదీకాదు

**131.** కేరళ తర్వాత అత్యధిక స్త్రీ, పురుష నిష్పత్తి ఉన్న రాష్ట్రం?

1) పశ్చిమ్ బంగా
2) మహారాష్ట్ర
3) తమిళనాడు
4) కర్ణాటక

**132.** కిందివాటిలో తప్పుగా ఉన్నదాన్ని గుర్తించండి.

1) అధిక జన సంఖ్య – ఉత్తర్‌ప్రదేశ్

2) అధిక స్త్రీ, పురుష నిష్పత్తి – కేరళ

3) అధిక జనసాంద్రత – బిహార్

4) అధిక వృద్ధిరేటు – నాగాలాండ్

**133.** భారతదేశంలో పిల్లల్లో లింగ నిష్పత్తి?

1) స్థిరంగా ఉంది 2) తగ్గుతోంది 3) పెరుగుతోంది 4) చెప్పలేం

**134.** దేశంలో 2011లో షెడ్యూల్డ్ కులాల జనాభా శాతం?

1) 12.6% 2) 15.6% 3) 16.6% 4) 18.6%

**135.** దేశంలో షెడ్యూల్డ్ తెగల జనాభా అధికంగా ఉన్న రాష్ట్రం ?

1) మధ్యప్రదేశ్ 2) ఒడిశా 3) రాజస్థాన్ 4) చత్తీస్‌గఢ్

**136.** సురేష్ టెండూల్కర్ నివేదిక దేనికి సంబంధించింది?

1) దారిద్ర్యరేఖ 2) విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు

3) వ్యవసాయ ఆదాయ పన్ను 4) సేవల పన్ను

**137.** ప్రతికూల చెల్లింపులకు తీసుకోవాల్సిన చర్య ఏమిటి?

1) అధిక మూల్యీకరణ 2) మూల్యహీనీకరణం

3) డీమోనిటైజేషన్ 4) ఏదీకాదు

**138.** ఆర్థిక వ్యవస్థ పురోగతి ఉంది అని చెప్పడానికి, తృతీయ రంగ వాటా జాతీయాదాయంలో?

1) తగ్గడం 2) పెరగడం

3) స్థిరంగా ఉండటం 4) మొదట పెరిగి తర్వాత తగ్గడం

**139.** 'పర్చేసింగ్ పవర్ పారిటీ' (PPP)కి సంబంధించి కిందివాటిలో సరైంది?

ఎ) వివిధ కరెన్సీల సాపేక్ష విలువ నిర్ణయించడానికి ఉపయోగించే పద్ధతి టెక్నిక్.

బి) 'ఒకేధర నియమంపై మార్కెట్లు పనిచేస్తాయి' అనే ఊహపై ఇది పనిచేస్తుంది.

సి) వివిధ ఆర్థిక ప్రజాజీవన ప్రమాణాలు పరిశోధించేందుకు IMF, WB ఉపయోగించే ఒక ప్రజాదరణ పొందిన పద్ధతి ఇది.

1) ఎ, బి 2) ఎ, సి 3) ఎ 4) అన్నీ

**140.** 'వలస వ్యవస్థ'కు సంబంధించి కిందివాటిలో సరైంది?

ఎ) రెండు దేశాల మధ్య రాజకీయ, సాంఘిక సంబంధాలు సూచిస్తుంది.

బి) ఒకటి రాజ్యాధికారం తీసుకుని పాలించే దేశం.

సి) రాజ్యాధికారం ఉన్న దేశ వ్యవస్థకు అనుగుణంగా పన్నుల విధానం.

డి) రెండు దేశాలకు రాజ్యాధికారం సమానం.

1) ఎ 2) ఎ, బి 3) డి, ఎ 4) బి, ఎ, సి

**141.** కింది ఐచ్ఛికాల్లో భిన్నమైంది?

1) పింక్‌కాలర్ పనివారు 2) గ్రేకాలర్ పనివారు 3) గోల్డ్‌కాలర్ పనివారు 4) బ్లూకాలర్ పనివారు

**142.** ఫొటోగ్రాఫర్లు ఒక-

1) గ్రీన్ కాలర్ పనివారు
2) ఎల్లో కాలర్ పనివారు
3) లైట్‌బ్లూ కాలర్ పనివారు
4) ఏదీకాదు

**143.** 1951లో శ్రామిక జనాభాలో పురుషుల శాతం?

1) 39%
2) 57%
3) 54%
4) 56%

**144.** ఎ.జి.బి. ఫిషర్ ప్రకారం కిందివాటిలో ఏది సరైంది?

1) ఎక్కువ తలసరి ఆదాయం, ప్రాథమిక రంగ కార్మికుల శాతానికి అనులోమానుపాతంలో ఉంటుంది.
2) ఎక్కువ తలసరి ఆదాయం, ద్వితీయ రంగ కార్మికుల శాతానికి అనులోమానుపాతంలో ఉంటుంది.
3) ఎక్కువ తలసరి ఆదాయం ప్రాథమిక రంగ కార్మికుల శాతానికి విలోమానుపాతంలో ఉంటుంది.
4) 1, 2 సరైనవి

**145.** WRR (పనిలో పాల్గొనే పనివారి రేటు)?

1) $\frac{\text{మొత్తం శ్రామికులు}}{\text{మొత్తం జనాభా}} \times \frac{1}{10}$

2) $\frac{\text{మొత్తం జనాభా}}{\text{మొత్తం శ్రామికులు}} \times \frac{1}{100}$

3) $\frac{\text{శ్రామిక జనాభా} + \text{మొత్తం జనాభా}}{\text{మొత్తం జనాభా}} \times \frac{1}{100}$

4) $\frac{\text{మొత్తం శ్రామికులు}}{\text{మొత్తం జనాభా}} \times \frac{1}{100}$

**146.** బ్రిటిష్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సలహా పూర్వక ప్రణాళిక బోర్డు అధ్యక్షుడు ఎవరు?

1) జాన్‌మథాయ్
2) జె.బి. మౌలంకర్
3) కె.సి. నియోగి
4) జి.డి. బిర్లా

**147.** కిందివాటిలో సరికానిది-

1) Men, Meterial, Missions ను ఉపయోగించి, వీటి ద్వారా సాధించాల్సిన లక్ష్యాలను విజయవంతంగా చేరుకోవడానికి తయారు చేసిన ప్రణాళికను భౌతిక ప్రణాళిక అంటారు
2) ఆర్థిక వనరులను ఉపయోగిస్తూ నిర్దిష్టకాల పరిమితిలో లక్ష్యాలను సాధించే ప్రణాళికలను విత్త ప్రణాళిక అంటారు
3) భౌతిక ప్రణాళికల్లో ఆర్థిక వనరుల గురించి పేర్కొంటారు
4) విత్త ప్రణాళికలను భారత్ అమలు చేస్తుంది

**148.** ప్రణాళిక మూలధన సేకరణలో అత్యధిక వాటా కిందివాటిలో దేని నుంచి లభిస్తుంది?

1) బడ్జెట్ మిగులు
2) విదేశీ రుణాలు
3) దేశీయ రుణాలు
4) పైవన్నీ

**149.** భారత ప్రభుత్వం కింది ఏ సంవత్సరంలో సమ్మిళిత వృద్ధి భావనను ప్రకటించింది?

1) 2000 – 01
2) 2007 – 08
3) 2004 – 05
4) 2012 – 13

**150.** కింద ఇచ్చిన వివిధ ప్రణాళికలు, తలసరి ఆదాయ వృద్ధిరేట్లను జతపరచండి.

| ప్రణాళికలు | వృద్ధి |
|---|---|
| 1) 8వ | ఎ) 4.6% |
| 2) 11వ | బి) 3.5% |
| 3) 9వ | సి) 5.9% |
| 4) 10వ | డి) 6.3% |

1) 1-ఎ, 2-బి, 2-సి, 4-డి
2) 1-డి, 2-ఎ, 3-బి, 4-సి
3) 1-ఎ, 2-డి, 3-సి, 4-బి
4) 1-ఎ, 2-డి, 3-బి, 4-సి

## సమాధానాలు

1-4; 2-1; 3-3; 4-4; 5-3; 6-3; 7-4; 8-2; 9-4; 10-3; 11-3; 12-1; 13-3; 14-2; 15-2; 16-2; 17-3; 18-2; 19-1; 20-1; 21-2; 22-4; 23-3; 24-4; 25-3; 26-4; 27-3; 28-3; 29-1; 30-3; 31-3; 32-1; 33-3; 34-1; 35-2; 36-2; 37-3; 38-4; 39-4; 40-3; 41-1; 42-4; 43-1; 44-4; 45-2; 46-1; 47-4; 48-3; 49-4; 50-3; 51-3; 52-4; 53-4; 54-2; 55-3; 56-2; 57-4; 58-1; 59-1; 60-4; 61-4; 62-2; 63-1; 64-4; 65-3; 66-2; 67-4; 68-3; 69-2; 70-4; 71-3; 72-4; 73-3; 74-3; 75-4; 76-1; 77-3; 78-3; 79-1; 80-1; 81-3; 82-2; 83-3; 84-1; 85-1; 86-3; 87-2; 88-4; 89-4; 90-3; 91-3; 92-2; 93-4; 94-4; 95-3; 96-3; 97-1; 98-4; 99-2; 100-2;101-1; 102-4; 103-1; 104-2; 105-4; 106-4; 107-3; 108-1; 109-4; 110-2; 111-3; 112-2; 113-3; 114-1; 115-1; 116-1; 117-3; 118-4; 119-2; 120-1; 121-4; 122-1; 123-2; 124-2; 125-3; 126-4; 127-2; 128-1; 129-4; 130-2; 131-3; 132-4; 133-2; 134-3; 135-1; 136-1; 137-2; 138-2; 139-2; 140-4; 141-4; 142-2; 143-3; 144-3; 145-4; 146-3; 147-3; 148-3; 149-1; 150-4.

**(ఈ నమూనా ప్రశ్నపత్రాన్ని తిరుపతిలోని శ్రీ ప్రజ్ఞా అకాడెమీకి చెందిన నిపుణులు రూపొందించారు.)**

www.eenadupratibha.net